# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 24 జూలై 2025


## శ్రీ సోమేశ్వరునికి ప్రత్యేక పూజలు.

**చిట్వేలి, జూలై 23, ప్రభాతవార్త:**

మాస శివరాత్రి శుభ సందర్భంగా స్థానిక శ్రీసోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం అర్చకులు స్వామివారికి ఏకవార రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం తదుపరి మహా మంగళహారతి వేద స్వస్తి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.



## జాతీయ స్థాయి పుట్‌బాల్ జట్టుకు శ్రీవేద విద్యార్థి

**మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :**

జాతీయస్థాయిలో జరిగే పుట్ బాల్ జట్టు పోటీలకు శ్రీవేద పాఠశాల విద్యార్థి రాజుశ్రీనివాసరెడ్డి ఎంపికైనట్లు జిల్లా క్రీడల కార్యదర్శి కె.మురళీధర్ తెలిపారు. ఈ విద్యార్థి జూన్ నెలలో మదనపల్లెలో జరిగిన జిల్లా స్థాయి పుట్ బాల్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనపరిచారన్నారు. అనంతరం జాతీయ స్థాయి జట్టు ఎంపికలకు ఎంపికయ్యారన్నారు. మద్య ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటాడని జిల్లా అద్యక్షులు దిలీప్ తెలిపారు. జాతీయ స్తాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని శ్రీవేద పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మినారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మహేంద్రలు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి

**కడప కలెక్టరేట్, జూలై 23 : ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను జిల్లాలో పారదర్శకంగా అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జిల్లాలో రాంప్ కార్యక్రమం, పి4, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ కార్యక్రమాల అమలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. MSME లను ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికంగా జిల్లాను అభివృది చేయడం కోసం రాంప్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే, గ్రామసభలు ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. (RAMP) కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో MSME ల పనితీరును పెంచడం మరియు వేగవంతం చేయడం (RAMP) రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా ఎంటర్‌ప్రెన్యూర్లను సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోం దన్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ కూడా ప్రభుత్వ రంగానికి ఆర్థిక మద్దతునిస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉద్యం వర్క్‌షాప్‌లను నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అందుకు గాను అన్ని మండలాల్లో MSME సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు అవసరమైన ఎంట ర్ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ESDP), ఎంపానెల్మెంట్ ఆఫ్ బిజినెస్ డెవలప్ మెంట్ సర్వీస్ (BDS) ప్రొవైడర్లను భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. పి4 ఫౌండేషన్ అమలులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లాలో ఇప్పటికే జిల్లాలో 78 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, దాదాపు 10 వేల మందిని ఎంపిక చేసిన మార్గదర్శుల ద్వారా అడాప్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ పి 4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయడం జరుగుతోందన్నారు. దీనికోసం సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాలు, వార్డుల్లో జులై 17 నుండి ఆగస్టు 5 లోపల గ్రామసభలను నిర్వహించి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మోలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. మండలంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేసేందుకు అక్కడి సదుపాయాలను, అనుకూలతలను పరిశీలించి మండలానికి ఒక స్మార్ట్ కిచెన్ లను ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేకధికారులు, ఎపిడివోలు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి అదనంగా మండలంలో మరొక స్మార్ట్ కిచెన్ ను కూడా ఏర్పాటు చేయవచ్చున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా అన్ని మండలాల్లో కిచెన్ ఏర్పాటు, ఫుడ్ సరఫరా సమయం, శుచీ శుభ్రత కు తప్పక పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్రమోహన్, సీపీవో హాజరతయ్య, డిఆర్డీఏ, డ్వామా పీడీ ఆది శేషారెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిపిఓ ఏవో ఖాదర్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు పాలనలో రెట్టింపు సంక్షేమం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



మన్నూరులో మహిళా వ్యాపారవేత్తతో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, జూలై 23 ప్రభాతవార్త :**

వైకాపా హయాంలో సంవత్సర పాలనలో జరిగిన అభివృద్ధి కంటే కూటమిపాలనలో రెట్టింపు సంక్షేమం కుటుంబ ప్రభుత్వం ప్రజలకు అందించదం జరిగిందన్నారు. బుధవారం రాజంపేట పట్టణం మన్నూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఆయన హాజరై ఇంటింటికి వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా "సుపరిపాలనలో తొలి అడుగు" ఉత్సాహంగా కొనసాగుతుందని, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసేందుకు ముమ్మరంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, సీనియర్ నాయకులు గీతాంజలి రమణ, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివనారాయణ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లిరెడ్డయ్య, ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్, కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్ చంద్రమోళి, జి.వి సుబ్బరాజు, వార్డు అధ్యక్షులు బోనం పట్టాభి, హుమయున్, తుపాకుల ఖాదర్ భాషా, తుపాకుల గోపి, మందా శ్రీనివాసులు, హుస్సేనయ్య తేజాల ఆనంద్, ఎన్టీఆర్ కేశవ, పరశురాం నాయుడు, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు దేశానికి అవసరమైన ఆవిష్కరణలు

**రాజంపేట, జూలై 23 ప్రభాతవార్త**

కలలు కనాలి సాకారం చేసుకోవాలి అన్న క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం మాటలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశానికి అవసరమైన ఆవిష్కరణలు విద్యార్థి దశ నుంచే శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు సైన్స్ ఎక్స్పో ప్రారంభించామని అన్నారు. స్పేస్ ఎక్స్పో ను వినియోగించుకొని విద్యార్థులు మరిన్ని ఆవిష్కరణలను చేయగలగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం రాజంపేట లోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, స్పేస్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్పేస్ ఎడ్యుకేషన్ ఎక్స్పో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థి దశలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఏర్పాటుచేసిన స్పేస్ ఎడ్యుకేషన్ ఎక్స్పో కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఉపగ్రహాలు, డ్రోన్స్ వంటి పరికరాలను విద్యార్థినీ విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటువంటి పరికరాల మీద ఆసక్తిని పెంపొందించుకుంటే భవిష్యత్తులో భారతదేశానికి ఉపయోగపడే విధంగా ఎన్నో ఆవిష్కరణలను చేయొచ్చన్నారు. మన భారతదేశం దేశాలైన రష్యా, చైనా అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడగలుగుతోందంటే దానికి కారణం ప్రభుత్వ పాఠశాలలో చదివిన వ్యక్తులే నని ఉన్నారు. అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద అబ్దుల్ కలాం లాంటి వాళ్ళు చెప్పిన విధంగా పట్టుదల ,కలలుగనే స్వభావం ఉంటే ఎంత క్లిష్టమైన లక్ష్యాలనయినా చేరుకోవచ్చు అన్నారు. గరుత్మంతుడి కథలో చిన్న పక్షికి ఉన్న పట్టుదల మనకు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయానికి, వరదలు వచ్చిన ప్రాంతాలలో ఆహారం సరఫరా చేయడానికి వినియోగిస్తోందన్నారు. ఇటువంటి టెక్నాలజీలను మరింత ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. స్పేస్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి ఎన్నో కార్యక్రమాలు రూపొందించిందని అటువంటి కార్యక్రమాలను వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్కాన్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ ప్రనీష్, రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నాగమణి, రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని, తదితరులు పాల్గొన్నారు.



స్పేస్ ఎడ్యుకేషన్ ఎక్స్పో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,

## రాజధానిపేరుతో రియల్‌దందా

**మదనపల్లెక్రైం, జూలై 23 ప్రభాతవార్త :**




రాజధాని అమరావతి పేరుతో అధికార కూటమి ప్రభుత్వం రియల్ దందా చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజి ఎంపి చింతామోహన్ విమర్శించారు. బుధవారం ఆయన మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో రాజధాని పేరుతో 70 వేల ఎకరాలు సేకరించి వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన నగరాల కంటే పెద్దదిగా అమరావతిని నిర్మిస్తున్నామంటూ ప్రజలను మోసం చేస్తునన్నారు. రాష్ట్రంలో 20 జిల్లాల ప్రజలు రాజధానికిగా అమరావతిని అంగీకరంచటం లేదన్నారు. పరిపాలన రాజధాని రాయలసీమ ప్రాంతంలో వుండాలని ప్రజలు కొరుకుంటున్నారన్నారు. పవిత్రమైన తిరుమలలో ఇప్పటికి అంటరానితనం కొనసాగుతోందని అవేధన వ్యక్తం చేశారు. మంగళవారం తిరుమల బోర్డు మీటింగ్ ముగిశాక ఓ అధికారి అన్యమతస్తుల గురించి చేసిన వాఖ్యలు అభ్యంతకరంగా వున్నాయన్నారు. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిని మద్యం కేసులో అరెస్ట్ చేయటం బాధకరమన్నారు. ఎంతోకాలంగా తనకు పరిచయం వున్న మిథున్‌రెడ్డి జైలులో వుండటం జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. 1987వ సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి, దివంగత నేత రాజీవ్‌గాంధీ ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలలు వుండేలా చట్టం చేయటం జరిగిందన్నారు. అయితే రాష్ట్రంలో 35వేల ప్రాథమిక పాఠశాలలు వుండగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకుని 9 రకాల పాఠశాలల పేరుతో 5వేల పాఠశాలలు మూతవేశారన్నారు. వచ్చే ఏడాది మరో 5 వేల పాఠశాలలు మూతవేయటానికి రంగం సిద్ధం చేస్తోందన్నారు. మూడేళ్లలో రాష్ట్రంలో కేవలం 10వేల ప్రాథమిక పాఠశాలు మాత్రం అందుబాటులో వుంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం వుందన్నారు. ప్రాథమిక పాఠశాలలు మూత పడటం వల్ల ఇప్పటికే 3లక్షల మంది చిన్నారులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. ఇప్పటికైన మూతబడిన ప్రాథమిక పాఠశాలలను పునరుద్ధించాలని సూచించారు. కార్యక్రమంలో మదనపల్లె కాంగ్రెస్‌నాయుకులు రెడ్డిసాబ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వేమంత్రిని ఎంపీ అవినాష్‌రెడ్డి

### పలు సమస్యలపై మంత్రి దృష్టికి తెచ్చిన ఎంపీ

**పులివెందుల, జూలై 23, ప్రభాత వార్త:**

కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి డిల్లీ లోని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ ను కలసి జిల్లాలోని పలు సమస్యలను లేఖల ద్వారా మంత్రి దృష్టికి తెచ్చారు. బుధవారం డిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయం లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ ను కలిసి విద్యార్థుల రక్షణకు, ప్రజల నిత్య ప్రయాణ సౌకర్యానికి రోడ్డు రైలు ప్రమాద నివారణకు కడప - రాయచోటి రోడ్ లోని ఎల్ సి 122 వద్దరైలు అండర్ బ్రిడ్జ్ ని అత్యవసరంగా నిర్మించాలని కోరారు. అలాగే ప్రస్తుతం తిరుపతిషిర్డీ రైలు వారానికి ఒక్కసారే వెళ్ళే సదుపాయం ఉంది అని అలాగే ప్రయాణ సమయం దాదాపు 126 గంటలు పడుతుందని ప్రస్తుత రైలు మల్టీచేంజ్ రూట్లుగా వెళ్లడం వలన ఎక్కువ సమయం, ఎక్కువ ఖర్చు అవుతుంది అని, అలా కాకుండ తిరుపతి నుండి షిర్డీకి ప్రతి రోజు నేరుగా వెళ్లే రైలు సర్వీస్ ను కల్పించాలి అని తద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనీ కోరారు. అలాగే చెన్నై అహ్మదాబాద్ మధ్య నడిచే హంసఫర్ ఎక్స్ ప్రెస్ రైలు ను కడపలో స్టాపింగ్ కల్పించాలని కోరారు. ఇందుల కు మంత్రి సానుకూలంగా స్పందించారు.



## పంచాయతీ కార్మికుల గుర్తింపు : డిపిఓ

**పీలేరు జూలై 23 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సిబ్బంది గుర్తించడం కోసం అన్నమయ్య జిల్లా డిపిఓ రాధమ్మ మదనపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు గ్రామపంచాయతీ కార్యాలయంలో పీలేరు. డిప్యూటీ ఎంపీడీవో సమక్షంలో పంచాయతీ కార్మికులను ప్రతి కార్మికుడు ఉన్నాడా లేదా అనే కార్మికులు గుర్తించడం కోసం అన్నమయ్య జిల్లా డిపిఓ వచ్చి కార్మికులను గుర్తించడం ప్రతి కార్మికుడిని మాస్టర్ ఏసి పిలిచి చూడడం జరిగినది కార్మికులతో మాట్లాడి గుర్తించడం జరిగినది మదనపల్లి. డిఎల్పిఓ నాగరాజ్ సమక్షంలో 114 మంది పనిచేస్తున్న కార్మికులను గుర్తించి కలెక్టర్ కు పంపడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకటరామయ్య .పీలేరు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు. బివి .రమణ .ప్రధాన కార్యదర్శి ఓబులయ్య. కోశాధికారి. బి నాగార్జున పులి రెడ్డప్ప చిట్టెమ్మ సరోజ కార్మికుల 114 మంది కార్మికులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికులతో మాట్లాడుతున్న డిపిఓ రాధమ్మ

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**పులివెందుల, జూలై 23, ప్రభాత వార్త:**

కూటమి ప్రభుత్వం తరుపున రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని స్వేచ్ఛాయిత వ్యాపారాలు జరగాలని ఎవరైనా వ్యాపారులు సిండికేట్ ఐ రైతులకు మోసం చేయాలని చూస్తే చర్యలు తప్పవని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందులలోని మార్కెట్ యార్డులో ఉన్న చీని మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. గత 20 రోజులుగా చీని పంట ధర తగ్గుముఖం పట్టడంతో చీనీ మార్కెట్ ను ఆయన పరిశీలించారు. టన్ను 50 వేల రూపాయలు పలికిన చీని కాయల ధర ప్రస్తుతం 15000 రూపాయలు పలుకుతుంద న్నారు రైతులకు గాని వ్యాపారస్తులకు కానీ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలనీ సూచించారు. రాష్ట్రంలో ఉన్న చీని మార్కెట్ ఆధారం చేసుకొని ఇక్కడ కూడా వ్యాపారం చేయాలనీ తెలిపారు. ఇప్పటికే హార్టికల్చర్ హబగా చీని మరియు అరటి పంటల సాగులో రాబడిలో జీడీపీ నెంబర్ వన్ స్థానంలో ఉంది. అరటినీ గ్రేడింగ్ చేసి బాక్సులలో తరలించడం ద్వారా అధిక లాభం పొందుతున్నారన్నారు. చీని రైతులు కూడా గ్రేడింగ్ ద్వారా అధిక లాభం పొందవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం తరఫున రైతును అన్ని విధాలుగా ఆదుకుంటామని జాతీయస్థాయిలో పులివెందుల మార్కెట్ ను తీసుకువెళ్తామని హార్టికల్చర్ హబ్ గా పులివెందులను చేస్తామని రైతులు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

**7కు చేరిన జైలు అధికారుల సస్పెన్షన్**

**జైలు నుంచే ఎర్రచందనం స్మగ్లర్లు ఎర్రచందనం దందా**

**స్మగ్లర్లకు జైలు అధికారులే మొబైల్స్ అందజేత**

**రాజంపేట, జూలై 23 ప్రభాతవా ర్త**

కడప జిల్లా కేంద్రంలో మరో ఇద్దరు అధికారులపై వేటు పడింది. జైలు నుంచే ఎర్రచందనం స్మగ్లర్లు ఎర్రచందనం దందా సాగించేందుకు స్మగ్లర్లకు జైలు అధికారులే మొబైల్స్ అందజేసిన విషయం డిజి రవికిరణ్ విచారణలో వెలుగు చూసింది. ఏకంగా ఓ స్మగ్లర్ దగ్గర 10 మొబైల్ ఫోన్లు దొరకడం జిల్లా చరిత్రలోనే రికార్డ్ సృష్టించింది. తాజాగా ఇదే వ్యవహారంలో కడప కేంద్ర కారాగారంలో మరో ఇద్దరు అధికారులను సస్పెన్షన్ చేస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ రమేష్, జైలర్ రఫీ సస్పెన్షన్ చేస్తూ తిల శాఖ డిజి ఉత్తర్వులు జారీ చేశారు. జైలర్ రఫీ ఇటీవలే కడప నుంచి అనంతపురం జైలుకు బదిలీ అయ్యారు. ఎర్రచందనం స్మగ్లర్ కు కడప జైలులో సెల్ ఫోన్లు ఇచ్చారని ఇద్దరిపై అభియోగాలు నిజమే విచారణలో తేలింది. రెండు రోజుల క్రితమే కడప కేంద్ర కారాగారంలో ఐదుగురు జైలు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే.




## హమాలీలకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు

**రాజంపేట, జూలై 23 ప్రభాతవా ర్త**

జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు ఇరవై రోజులు దాటినా ఇంతవరకు జీతం చెల్లించలేదని. యూనిఫాం కుట్టు కూలి ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ , మేస్త్రి సూరి కోరారు. హమాలీలకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని కోరుతూ బుధవారం రాజంపేట సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులకు ప్రతి నెలా జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్నదని, సివిల్ సప్లయిస్ డీటీలు మూడవ తేదీ లోపు బిల్లులు పెట్టాలని కోరారు. డిటీలు బిల్లులు ఆలస్యగా పెట్టడం కారణంగానే జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతొందన్నారు. మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని పలు దఫాలుగా సివిల్ సప్లయిస్ డిఎం కు తెలియజేసినా ఆలస్యం జరుగుతూనే ఉందని ఆరోపించారు. రెండు నెలల క్రితం తిరుపతి జిల్లా ఏర్పేడు సివిల్ సప్లయిస్ పాయింట్లో పనిచేసిన సన్న బియ్యం ప్యాకింగ్ , లోడింగ్ చేసిన కూలి డబ్బులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చౌడయ్య, రాఘవేంద్ర, సుధాకర్, విజయ్, రామాంజి, కోవెట్ల, ఈరన్న, బాలరాజు, రామాజీ, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.






చీని మార్కెట్ వద్ద రైతులతో వ్యాపారులతో మాట్లాడుతున్న బిటెక్ రవి

## హెల్మెట్ వాహన రికార్డ్స్ తప్పనిసరిగా ఉండాలి



సుండుపల్లె, జులై 23, ప్రభాతవార్త:
వాహనదారులు నియమ నిబంధనలు తప్పక పాటించాలని లేనిపక్షంలో జరిమానాలు, మరియు శిక్షలకు గురికావలసి వస్తుందని సుండుపల్లె ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని వెంగమరాజు గారి పల్లె సమీపంలో ఆయన బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనాల యొక్క రికార్డులు తప్పనిసరిగా వాహనాలలోనే ఉంచుకోవాలని, హెల్మెట్ లేని ప్రయాణం నేరమని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి



కలికిరి, జులై 23, ప్రభాతవార్త:
కలికిరి-మదనపల్లి రోడ్డు మార్గంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలోని విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ హరికుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల ఉన్నత పాఠశాలను కలికిరి తహసీల్దారు హరికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థినిల వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినిలకు అదనపు గదులు మంజూరు చేయించాలని తహసీల్దారు దృష్టికి తెచ్చారు. గతంలో కూడా సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ తమ పాఠశాలను సందర్శించినప్పుడు అదనపు గదుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రిన్సిపల్ సోమశేఖర్ తెలిపారు. ఈ సమస్యను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగార్జున, వీఆర్వో ప్రసాద్‌రెడ్డి, తహసీల్దారు కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గిరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## వీఆర్వోపై ఏసీబీ అధికారుల విచారణ

కలికిరి, జులై 23, ప్రభాతవార్త:
కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వోగా గతంలో పనిచేసిన వీఆర్వోపై బుధవారం ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వోగా గతంలో మర్రికుంటపల్లె పంచాయతీలోని సర్వే నెంబర్ 269-ఏలోని భూమికి సంబంధించి వన్‌బీ, అడంగల్, పాసుపుస్తకం చేసేందుకు రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశారని రైతు హైకోర్టులో వీఆర్వోపై పిటీషన్ దాఖలు చేశారు. ఈ విషయంపై విచారణ చేపట్టి నివేదికలు అందించాలని హైకోర్టు ఏసీబీ అధికారులను ఆదేశించింది. దీంతో గతంలో ఏసీబీ అధికారులు కలికిరి తహసీల్దార్ కార్యాలయం చేరుకొని బూములకు సంబంధించి రికార్డులు పరిశీలించి విచారణ చేపట్టారు. అయితే బుధవారం మరో సారి ఏసీబీ సీఐ నాగరాజు, ఏఎస్పై వర్మ, హెడ్ కానిస్టేబుల్ కిరణ్‌లు కలికిరి తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని మరో సారి విచారణ జరిపారు. సర్వే నెంబరు 269 సంబంధించి రికార్డులు పరిశీలించి సంబందిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలికిరి తహసీల్దారు కార్యాలయానికి ఏసీబీ అధికారులు చేరుకొని అంతర్గతంగా విచారణ చేపట్టడం జరిగింది. అనంతరం ఏసీబీ అధికారులు మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీకి చేరుకొని సంబంధిత రైతులను కూడా విచారించారు. ఈ కార్యక్రమంలో కలికిరి తహసీల్దారు హరికుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన



చిట్వేలి,జులై 23, ప్రభాతవార్త:
స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం నందు బుధవారం సమాచార హక్కు చట్టం 2005 గురించి మండల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ మణి హాజరయ్యారు. ప్రజలకు తమకు కావలసిన సమాచారాన్ని ప్రతి శాఖ నందు సంబంధిత పౌర సమాచార అధికారికి దరఖాస్తు చేసి గడువులోపల పొందవచ్చుని సూచించారు. ప్రతి ఒక్కరూ అప్పిలు ద్వారా తమకు కావలసిన ఖచ్చితమైన సమాచారాన్ని సకాలంలో పొందేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. తద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత,జవాబుదారితనం పెరుగుతుందన్నారు. చట్టం యొక్క విధి విధానాలను అర్థమయ్యేలా అందరికీ వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సుధాకర్, గ్రామ స్థాయి వ్యవసాయ, ఉద్యాన శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు కు ప్రాధాన్యత కల్పించండి

### మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు జులై 23 ప్రభాతవార్త
రాష్ట్రంలో జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేసే క్రమంలో అన్ని అర్హతలు కలిగిన ప్రొద్దుటూరు ను జిల్లా కేంద్రం మరియు పార్లమెంటు కేంద్రం ఏర్పాటులో ప్రాధాన్యత కల్పించాలని మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలను వాటి కేంద్రాలను మార్పు చేసి ఏర్పాటు చేసే క్రమంలో విద్యా వైద్యం వ్యాపార తదితర రంగాల్లో అన్ని అర్హతలు కలిగిన ప్రొద్దుటూరు లో జిల్లా చేసేందుకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు అలాగే దేశవ్యాప్తంగా అసెంబ్లీ పార్లమెంటు నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా ప్రొద్దుటూరు పార్లమెంటు నియోజకవర్గంగా అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కడప ఉమ్మడి జిల్లాలో పది నియోజకవర్గాలు ఉన్నాయని అందులో ప్రధానంగా జనాభా ప్రాతిపదిక కానీ వ్యాపార రంగంలో కడప తర్వాత ప్రొద్దుటూరు పట్టణం అన్ని రంగాలలో ముందు ఉందన్నారు. వీటన్నిటికీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రొద్దుటూరు జిల్లా కేంద్రంగా అవకాశం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు నియోజక వర్గం కేంద్రంగా ప్రొద్దుటూరు ప్రకటించాలని ఆయన కోరారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు తహసిల్దార్ కార్యాలయాలను విస్తృత పరచాలని కనీసం ప్రొద్దుటూరు లాంటి మున్సిపల్ పరిధిలో మరో మూడు తాసిల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తే అన్ని రకాలుగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు ప్రొద్దుటూరు రూరల్ మండల పరిధిలో మరో రెండు తాసిల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




## ఎంఆర్పియస్ నూతన జెండా ఆవిష్కరణ



రామసముద్రం, జులై23 ప్రభాతవార్త
ఎంఆర్పియస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు హరి, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఎంఆర్పియస్ నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోటా దానియల్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటా దానియల్ మాదిగ మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగ 30సంవత్సరాల ఎంఆర్పియస్ ఉద్యమ పోరాటాలలో మాదిగల ఆత్మ గౌరవం, హక్కులు, ఎస్సీ వర్గీకరణ ఫలితాలు,కాకుండా ఆరోగ్యశ్రీ పథకం, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగుల పెన్షన్ పెంపుదలకు కారకులై, దేశంలోనే అన్నివర్గాల వారికి సమన్యాయం చేసిన మహోన్నత వ్యక్తి మందక్రిష్ణ మాదిగ అన్నారు. అలాగే ఎంఆర్పి యస్ జెండా ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై. రవీంద్ర మాదిగ, ఎంయస్పి నియోజకవర్గ నాయకులు ఆరేటి వాసు, కో ఇంచార్జ్ మోపూరి మనోహర్, ఎంఆర్పియస్ సీనియర్ నాయకులు జి. రాజేష్,ఎంయస్పి సీనియర్ నాయకులు కొండప్ప, మండల అధ్యక్షులు గంగాధర్,ఎంఆర్పియస్ ప్రచార కార్యదర్శి జి.వాసు, ఎంయస్పి మండల అధ్యక్షులు జి. సుధాకర్, విహెచ్పియస్ మండల అధ్యక్షులు విశ్వనాథ్, ఎంయస్ యఫ్ నియోజకవర్గ నాయకులు సుబ్బు, హరి,ఎంయస్ యఫ్ మండల అధ్యక్షులు భాస్కర్, ఎంఆర్పియస్ సీనియర్ నాయకులు మమ్మీ,ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు అశోక్, కార్యదర్శి రవి, ఖాన్, పతి, బన్నీ, గ్రామ పెద్దలు బాయప్ప, రమేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం




రామసముద్రం జులై 23 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు అలాగే బదిలీపై వెళ్తున్న పదిమంది ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం చిట్టిబాబు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అందరూ ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని, వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం చిట్టిబాబు, నారాయణ స్వామి, మోహన్ రెడ్డి, మంజునాథ్, శ్రీనివాస్, గాయత్రి, ఫణికుమార్, శ్రీదేవి, మీనా షహీరా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

### చికిత్స నిమిత్తం 108 సిబ్బంది రిమ్స్కు తరలింపు:

ఒంటిమిట్ట జూలై. 23( ప్రభాతవార్త)



ఒంటిమిట్ట మండలం నడింపల్లి మంగంపేట ఆంజనేయస్వామి ఆలయం, ఇరుకు రాళ్ల బోటు సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం సంబంధించినది. ఈ ప్రమాదంలో కారు ,లారీ ఢీకొన్నాయి. తెలిసిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. కడప చెన్నై జాతీయ రహదారి రాజంపేట రహదారి గుండా కడప వైపుకు వెళుతున్న కారు కడప రహదారి గుండా చెన్నై వెళుతున్న లారీ ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తరుణ్( 17 సంవత్సరాలు), కిరణ్ (20 సంవత్సరాలు), రాఘవేంద్ర వర్మ (20 సంవత్సరాలు), బాలు( 23 సంవత్సరాలు) అనే నలుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది నాగబాబు, ఒంటిమిట్ట పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ రవి, సుబ్బరాయుడు, పుల్లయ్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి తీవ్ర గాయాలై అధికస్రావంతో బాధపడుతున్న క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 27న బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు జిల్లా పర్యటన



ప్రొద్దుటూరు, జులై 23, ప్రభాతవార్త
భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సామాన్య కార్యకర్తకి అండగా వుండేదుకు ఈనెల 27 ఆదివారం కడప జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన జరగనుందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, బిజెపి పట్టణాధ్యక్షులు వంకదార నరేంద్ర రావు తెలిపారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని బిజెపి పట్టణ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనే ఈ కార్యక్రమానికి కడప జిల్లాలోని బిజెపి రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు మండల అధ్యక్షులు అన్నీ మోర్చాల నాయకులు, మండల కమిటీ నాయకులు ప్రత్యేకంగా క్రియాశీలక సభ్యులు తప్పకుండా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎం కుమారి, ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, ముత్యాల శ్రీ శ్రీ శివ నాగిరెడ్డి, చౌదయ్య, హరికృష్ణ ఉపాధ్యక్షులు రవి ప్రకాష్, రవితేజ, వెంకట నారాయణ, పరమేశ్వరరావు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మోత్కూర్ వెంకటరమణ, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు..

కడప కార్పొరేషన్, జులై 23 ప్రభాతవార్త:
రాజకీయాల్లో రాణించాలంటే ప్రజాసేవ చేయాలి. అటువంటిది నన్ను టార్గెట్ చేస్తూ టి ఎన్ ఎస్ ఎఫ్ నేత బొజ్జా తిరుమలేష్ వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సాయి దత్త మండిపడ్డాడు. ఇక నన్ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం కడప వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలేశ్ మాట్లాడిన విధానం చూస్తే చాలా విడ్డూరంగా ఉందన్నారు. నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి మాట్లాడడం సబాబు కాదు, స్థాయికి తగిన మాటలు మాట్లాడడం నేర్చుకో, నీ అరాచకాలు భరించలేకనే టిడిపి నుండి సస్పెండ్ చేశారు. పార్టీ పేరు చెప్పుకొని విద్యాసంస్థలను బెదిరించి మహానాడు పేరుతో డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సందీప్ రెడ్డి, కడప నగర విద్యార్థి భాగం అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, నగర్ ఎస్సీ విభాగం అధ్యక్షులు కంచుపాటి బాబు పాల్గొన్నారు.



## జగన్ కూడా నా రోజా...!

పెద్దమండెం జులై 23 ప్రభాతవార్త



ప్రజా ప్రతినిధులు అయినటువంటి ఎమ్మెల్యేలను గాలి నా కొడుకులని తిట్టడం ఎంతవరకు న్యాయమని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు సిద్ధపర ప్రసాద్ ప్రశ్నించారు. రోజా ఒక ప్రజా ప్రతినిధి మాజీ మంత్రి అయిన ఆమె మాట తీరు ప్రజలు మహిళలు అసహ్యించుకుంటున్నారన్నారు ప్రజాపతి నిధులను గాలి నా కొడుకులంటూ సంబోధించడం చాలా సిగ్గుచేటని అన్నారు అంటే వైసీపీలో ఉన్న 11 మంది ఎమ్మెల్యేలు కూడా అందులో ఉన్న జగన్ కూడా ఎమ్మెల్యేని కాబట్టి జగన్ కూడా గాలి నాకొడుకేనా అని ప్రశ్నించారు ఎంతటికి దిగజారుతున్న రోజా మాటల తీరును నివారించాల్సిన వైసిపి అధిష్టానం అందుకు వంతపాడుతూ ఉందని సభ్య సమాజానికి ఏమి సమాధానం చెప్పాలని చూస్తున్నారు ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలు మిమ్మల్ని గౌరవిస్తారా మళ్లీ ఎన్నికల్లోకి రాణిస్తారా అనే ఆలోచన కూడా లేకపోయిందని ఇటువంటి వారిని మాటలను నివారించాల్సిన అధిష్టానమే పట్టించుకోకపోవడంతో పార్టీ వీరితో సర్వనాశనమై దిగజారిపోయిందని అన్నారు. ఈ జన్మలో బుద్ధి రాదంటూ ఎద్దేవా చేశారు. లిక్కర్స్ కెమెరా ఆధారాలతో బయటపడ్డాడు కాబట్టి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారు అక్రమ అరెస్టు అనడం ఒక ఎంపీ స్థాయి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు తప్పులు చేశారు కాబట్టి ప్రభుత్వం అరెస్టు చేసింది.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

### మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, ఇన్‌చార్జ్‌లు



రికాలింగ్ చంద్రబాబు పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :
కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డిలు తెలిపారు. బుధవారం పట్టణంలోని దేశాయ్ పంక్షన్‌హాలులో వైకాపా నాయకులు బాబు ష్యూరిటీ-మోసం గ్యారింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో ఎంతమంది ప్రజలు లబ్దిపొందారు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పథకాల పట్ల ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని ప్రజలకు కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. అంతేకాకుండా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతూ వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులపైన పనిగట్టికొని కేసులు పెడుతోందని కూడా తెలపాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు గెలుపొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైకాపా కార్యకర్తలు, నాయకులు వార్డుల్లో, గ్రామాల్లో ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోయేది వైకాపా ప్రభుత్వమేనంటూ ప్రజలకు చెప్పాలన్నారు. సూపర్‌సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని కూడా ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూషరెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద మాజీ ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, శ్రీనాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు మోబీనా, షబానా, లత, రేణుక, సుగుణ, మహిళా నాయకురాళ్ళు రేవతి, నాగమణి, మేరీ, శ్యామల, శరదారెడ్డి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపు చర్యలు ఎక్కడ

### విద్యుత్ కార్యాలయం ఎదుట బివైఎస్ నిరసనలు



నిరసన తెలుపుతున్న దృశ్యం

మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :
పట్టణంలో రోడ్లుకు అడ్డంగా, ప్రమాదకరంగా ఉన్న అక్రమ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగింపు చర్యలు ఎక్కడ అంటూ బహుజన యువసేన (బివైఎస్) ఆధ్వర్యంలో విద్యుత్ డివిజనల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ మాట్లాడుతూ పట్టణంలో పలు చోట్ల కమర్షియల్ పర్పస్‌కోసం చేసుకొన్న విద్యుత్ ట్రాన్‌ఫార్మర్లను యాజమాన్యం వారి సొంత స్థలాల్లో కాకుండా రోడ్లుకు అడ్డంగా నిర్మించి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారన్నారు. మరికొంత మంది తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు నిర్మించి ప్రమాదాలకు గురయ్యే విధంగా ఉన్నాయన్నారు. ఈవిషయంపై స్థానిక సబ్‌కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో విన్నవించగా మున్సిపల్ కమీషనర్ ఇచ్చిన నివేదికల ద్వారా విద్యుత్ అధికారులు అక్రమంగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించాలని నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి 50రోజులు అవుతున్నా ఇంతవరకు పట్టణంలో ఎక్కడా ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించలేదన్నారు. అక్రమంగా నిర్మించిన ట్రాన్స్‌పార్మర్లను విద్యుత్ అధికారులు ఎందుకు తొలగించలేదంటూ ప్రశ్నించారు. సంబంధిత అధికారులు స్పందించి ఇకనైనా అక్రమంగా పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలానిబాషా, హరిక్రిష్ణ, శశికుమార్, వినయ్, శ్రీనివాసులు, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



దువ్వూరు, జూలై 23, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని మైదుకూరు నియోజికవర్గం పరిశీలకుడు పుల్లారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పంపిణీ సక్రమంగా అంతదుతున్నాయా లేదా అందకుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను వారి దృష్టికి వెళ్లగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడ చేస్తున్నారని అందులో భాగంగానే మండలానికి సిమెంట్ రోడ్లకు గాను నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇంచార్జ్ రాంబాబు, తహర్ హుస్సేన్, నాగరాజు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## నిధులు కేటాయించాలి

### కాంగ్రెస్ నాయకులు ఎస్.కె.బాషా

మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :



ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, ఉర్దూభాషకు విస్తృత ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్యజిల్లాలో యూనాని మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ఉర్దూ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రజలకు యూనాని ఆసుపత్రులను చేరువ చేసి వైద్యులను, మందులను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. దేశంలో ఉర్దూ భాషకు హిందీకి, ఉర్దూ అరబ్‌కి విడదీయరాని బంధం ఉందన్నారు. ఉర్దూ భాష మాట్లాడితే దేశవ్యాప్తంగా రాణించే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఉర్దూభాషకు ప్రభుత్వం ప్రాధాన్యత పెట్టిందన్నారు. ఉర్దూ ఉపాధ్యాయులు కొరత, ఉర్దూ పుస్తకాల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఉర్దూ లైబ్రరీలు ఏర్పాటు చేసి పోటీపరీక్షలకు సన్నదం కావడానికి అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురవాలన్నారు. ఉర్దూ ఉన్నత విద్యను అభ్యసించే విధంగా కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ఉర్దూ అకాడమిలను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## నర్సరీ నిర్వహణకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



రామాపురం జులై 23. ప్రభాతవార్త
నర్సరీ నిర్వహణకు రైతులు తప్పనిసరిగా నర్సరీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉద్యాన అధికారి సింధూరి సూచించారు... బుధవారం రామాపురం మండలం లోని వివిధ నర్సరీలను పరిశీలించి నర్సరీ చట్టంలోని పలు అంశాలను నర్సరీ యజమానులకు వివరించారు.. నర్సరీ స్థాపించిన 6 నెలల లోపు రిజిస్ట్రేషన్ చేసుకుని లైసెన్స్ పొందాలని తెలిపారు.. లైసెన్స్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని నర్సరీ యజమానులకు వివరించారు.. లైసెన్స్ పొందుటకు నర్సరీ ఉన్న భూమి తాలూకా పాస్‌బుక్ జిరాక్స్ మరియు వన్ బి ఒకవేళ కౌ లు భూమి అయినచో కనీసం మూడు సంవత్సరాలకు లీజ్ అగ్రిమెంట్, ఆధార్ కార్డు జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు రాబోవు మూడు సంవత్సరాల కాలంలో నర్సరీలో పెంచు మొక్కల వివరముల అంచనా, నేల మరియు నీటి విశ్లేషణ పరీక్ష నివేదిక, నర్సరీ యొక్క నమూనా మ్యాప్ మరియు చలానా మొత్తము చెల్లించి నర్సరీ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.. నర్సరీలో నాణ్యత గల ఆరోగ్యవంతమైన అధిక దిగుబడినిచ్చే రకాలను మాత్రమే ఉత్పత్తి చేయవలెనని కొనుగోలుదారుకు తప్పనిసరిగా కంపెనీ, పంట,రకం, మొక్కల సంఖ్య, రేటు ,నమోదు చేసి బిల్లు ఇవ్వవలెనని తెలిపారు... ప్రతి నర్సరీలోనూ మొక్కలు అమ్మడానికి సంబంధించిన రిజిస్టర్. నర్సరీలో చేపట్టబడిన సస్యరక్షణ వివరములు రిజిస్టర్ ,విత్తన కొనుగోలు రిజిస్టర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చొరవతో చెక్కుల పంపిణీ

బద్వేలు, జులై 23, ప్రభాతవార్త
బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం కాల్వపల్లి వీరారెడ్డి కుమారుడు శివారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కు తెలుపగా ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తుకు సిఫారసు లేఖతో ముఖ్యమంత్రి ని అభ్యర్థించారు. ఆమె అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శివారెడ్డికి 3 లక్షల రూపాయల ఎల్ వో సి చెక్కును పంపించారు. ఈ సందర్భంగా ఆ చెక్కును బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయమ్మ శివారెడ్డి తండ్రి వీరారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు తమకు అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీకి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేలును తాము ఎన్నటికీ మరువమన్నారు



## యాప్ మోసాలపై ఫిర్యాదు

మదనపల్లె క్రైమ్, జూలై 23 ప్రభాతవార్త.
యాప్ ద్వారా మోసపోయిన బాధితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోళ్లబైలు పంచాయతీ ఎగువ కురువంకకు చెందిన వ్యక్తి యాప్‌లో పెట్టుబడి పెడితే ప్రతిరోజు ఇంట్లోనే కూర్చొని డబ్బు సంపాదించవచ్చని బాధితులను నమ్మించాడు. ఇందులో రూ. 2 వేలు పెడితే రోజుకు ఐదు వీడియోలు వస్తాయని వాటిని వీక్షిస్తే ఒక్కో వీడియోకు రూ. 65లు, రూ. 5,400 పెట్టుబడి పెడితే పది వీడియోలు వస్తాయని వాటి వీక్షిస్తే ఒక్క వీడియోకు రూ. 160 లు వస్తాయని చెప్పారు. రూ.32 లక్షల పెడితే 200 వీడియో లు వస్తాయని వాటిని వీక్షిస్తే రోజుకు రూ. 1,50,000 సంపాదించవచ్చని ప్రచారం సాగించారు. దీంతో పాటు స్పిన్ బాల్ ను టచ్ చేస్తే అందులో టీవీలు, లాప్ టాప్ లు, మొబైల్స్ బహుమతులు తగులుతాయని, వాటిని అరా యాప్ సభ్యులకు ఇస్తారని నమ్మ బలికాడు. దీంతో పలువురు ఆశావహులు ఇందులో పెట్టుబడి పెట్టగా ఎవరికి డబ్బులు రాలేదు. బహుమతులు రాలేదు. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులను ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సమాచార హక్కుచట్టంపై అవగాహన

కురబలకోట, జులై 23 ప్రభాతవార్త :
కురబలకోట మండలం అంగళ్ళులోని రైతు సేవా కేంద్రంలో బుధవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయఅధికారిని ఆధ్వర్యంలో నిర్వమించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం, సమాచార చట్టానికి వివిధ సెక్షన్లు, సమాచారం ఇవ్వడానికి ఉన్న కాలపరిమితం, చట్టంలోని మినహాయింపులు, సమాచార హక్కు చట్టం కింద ఏ విధంగా అప్లై చేయాలని తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# తాళ్లపాక అభివృద్ధికి టీటీడీ ఆమోదం పట్ల రమేష్ నాయుడు హర్షం

రాజంపేట, జూలై 23 ప్రభాతవార్త

తొలి వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు అన్నమాచార్య జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సమావేశంలో ఆమోదం తెలపడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుకుంట రమేష్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవలే రమేష్ నాయుడు టిటిడి పాలకమండల్ సభ్యుడు బిజెపి రాష్ట్ర నేత భాను ప్రకాష్ తో కలిసి టీడీపీ చైర్మన్ దృష్టికి తాళ్ళపాక అభివృద్ధి గురించి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంలో పేర్కొన్న అంశాలను కిటిడి పాలకమండలి సమావేశంలో అజెండాల్లో కూడా పేర్కొన్నారు. అంతేకాకుండా ఎంపిక చేసిన అభివృద్ధి పనులను చేపట్టేందుకు కార్యచరణ సిద్ధం చేస్తామని టిడిపి చైర్మన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో తాళ్లపాక అభివృద్ధికి కృషి చేసిన రమేష్ నాయుడును బుధవారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తాళ్లపాక అభివృద్ధి పట్ల టిడిపి చైర్మన్ బిఆర్ నాయుడు అంకితభావంతో స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తాళ్లపాక రహదారిని విస్తరించి రోడ్డుకి ఇరువైపులా కవులు కళాకారులు విగ్రహాలు ప్రతిష్టించి, లైటింగ్ దేవుని పాటలతో కూడిన మైక్ సెట్టింగ్ అరేంజ్మెంట్, తాళ్లపాక చెరువులో అన్నమయ్య కూర్చునిపద కవితలు రాస్తున్నట్లుగా విగ్రహం ఏర్పాటు చేయాలని, సంగీత, నృత్య కళాశాలల తో పాటు మ్యూజియం, సుదర్శన్, లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేయాలని అలాగే అన్నమయ్య గతంలో ఎలా జీవించి ఉన్నారో అలాంటి చిత్రాన్ని ఒక చిన్న ఇంటిని నిర్మించడం ధ్యాన మందిరాన్ని పునర్నిర్మించడం, 108 అడుగుల విగ్రహం దగ్గర ఉన్న వెంకటేశ్వర స్వామి గుడిని నవంబర్ లో ప్రారంభిస్తారని చెప్పడం విన్నవించడంతో స్పందించిన ఈవో శ్యామల రావు టిటిడి బోర్డు మీటింగ్ లో



పోతుగుంట రమేష్ నాయుడును సన్మానిస్తున్న తాళ్ళపాక గ్రామస్తులు

16 అంశాలను అజెండాగా పెట్టి తాళ్లపాక అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇందుకు టిటిడి ఈవో శ్యామల రావుకు, చైర్మన్ బిఆర్ నాయుడుకు, జేఈవో వీరబ్రహ్మంలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. త్వరలో గ్రామస్థులం కలిసి తిరుపతికి వెళ్లి వారిని కూడా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వై సురేష్ రాజు, పట్టు పోగుల ఆదినారాయణ, తోట నగేష్, పి పాపయ్య తాళ్లపాక గ్రామస్తులు ఉద్దండం సుబ్రహ్మణ్యం, జవ్వాజి అదృష్టదీపుడు, జవ్వాజి మోహన్ రావు, జవ్వాజి వంశీ, కొత్తపల్లి నరేంద్ర, రామ గోవిందు, వెంకటరాజులతోపాటు తాళ్లపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

రామాపురం జూలై 23 ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయ రాణి పేర్కొన్నారు బుధవారం మండలంలోని నల్లగుట్ట పల్లి రైతు సేవ కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై నాగమణి, ఏఈఓ కవిత, ఏఎస్ఓ కరుణ, రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

రామాపురం, జూలై 23. ప్రభాతవార్త



మన ఇంటిని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఆదర్శ గ్రామంగా ఉంచుకుందామని కేంద్ర శానిటేషన్ టీం సభ్యుడు దామోదరం గోపగుడిపల్లె శుద్ధమల్ల సర్పంచులు ముంగర సరోజమ్మ, శుద్ధమల్ల లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోని గోపగుడిపల్లి శుద్ధ మల్ల గ్రామంలో బుధవారం స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 భాగంగా సోమవారం సెంట్రల్ శానిటేషన్ టీం సభ్యుడు గ్రామంలో పర్యవేక్షించారు. సందర్భంగా గ్రామంలోని పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను హెల్త్ సెంటర్ ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లను వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు ముంగర సుబ్బయ్య శుద్ధ మల్ల శంకరయ్య గ్రామ కార్యదర్శి నాగమణి డిఆర్పిఆశ్రాఫ్ ఆలీ స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ కాన్సలెంట్ మద్దిలేటి సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్త ఆరోగ్యకార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్

సుండుపల్లి, జూలై 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తాసిల్దార్ మహబూబ్ చాంద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ దిలీప్ గుప్తా ను హాస్పిటల్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పటల్ యొక్క రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం డాక్టర్ దిలీప్ గుప్తా మాట్లాడుతూ 100 నుంచి 120 మంది ప్రతిరోజు పేషెంట్స్ వస్తారని తెలియ యజేశారు. హాస్పటల్ కి నీటి సమస్య ఉందని హాస్పిటల్ లో ఉన్నటువంటి బోరు మోటార్ తో సహా పూడిపోయిందని పైప్ లైన్ పగిలిపోయిందని వస్తున్న నీరు అంతంత మాత్రంగానే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి, విఆర్ఓ వెంకటరమణ, సూపర్వైజర్ సదాశివ రెడ్డి, స్టాఫ్ నర్స్ లక్ష్మి, వీఆర్ఏలు రమణ, రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అవకతవకలపై విచారణ పూర్తి

తొండూరు జూలై 23 ప్రభాతవార్త:

మండల పరిధిలో వివిధ గ్రామాల ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని నిగ్గు తేల్చేందుకు తొండూరు మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండలంలోని 15 పంచాయతీల పరిధిలోని ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు పంచాయతీల పరిధిలోని సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు ఉపాధి సిబ్బందికి 1,30,400 జరిమానా విధించారు. మిగిలిన పనులను సత్వరమే చేయించి వాటి యొక్క బిల్లులను తమకు నివేదించాలని వారిని హెచ్చరించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

పెనగలూరు జూలై 23 ప్రభాతవార్త



ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాల కరపత్రాలను ప్రతి గడపకు అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం మండలంలో తెలుగు తమ్ముళ్ల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు. బుధవారం కొండూరు పంచాయతీలోని సిరివరం తీరనంపల్లి గ్రామాలలో ఈ కార్యక్రమం జరిగింది అలాగే ఓబిలి, సిద్ధవరం గ్రామాలలో కూడా ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి దామోదర్ నాయుడు, కే సుదర్శన చౌదరి, చంద్ర యాదవ్, కళాచంద్ర, ఇంద్రారెడ్డి, వెంకటేష్ యాదవ్, అమీరుల్లా, శ్రీనివాసులు, జి రెడ్డయ్య, గంగయ్య యాదవ్, యానాదయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

తంబళ్లపల్లె జూలై 23 ప్రభాతవార్త ః



ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏవో రమణకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎద్దుల వారి పల్లి వ్యవసాయ కార్యాలయంలో ఏవో రమణ కుమార్ సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం లో ప్రజలు తమకు కావలసిన సమాచారం ప్రతి శాఖ నుండి సంబంధిత పౌర సమాచార అధికారికి దరఖాస్తు చేసి సమాచారం పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సురేష్, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు ఎన్నో ప్రయోజనాలు

పెనగలూరు జులై 23 ప్రభాతవార్త



నానో యూరియా డిఏపిల వినియోగం వలన రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ సూచించారు. బుధవారం నారాయణ నెల్లూరు, కోమంతరాజపురం, ఓబిలి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి ఎన్ కే సుబ్రహ్మణ్యం అధ్యక్షతనరైతులకు నానో ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డి.ఏ. ఓ మాట్లాడుతూ రైతులు అధికంగా రసాయనక ఎరువులు వాడటం వలన భూములు సారవంతం కోల్పోయి నిస్సారంగా మారిపోతున్నాయని దానివల్ల పంట దిగుబడి బాగా తగ్గిపోతుందని తెలిపారు. రాజంపేట ఏడిఏ మాట్లాడుతూ నానో యూరియా డిఏపి వాడే విధానాన్ని చూడాలనుకునే రైతులకు రైతు ప్రదర్శన క్షేత్రాలలో ఇస్కో కంపెనీ ప్రతినిధులు శాంపిల్స్ బాటిల్స్ ఇస్తున్నారని ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతుభరోసా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘర్షణ కేసులో ఐదుగురికి రిమాండ్.

తొండూరు జూలై 23 ప్రభాతవార్త:

తొండూరు మండలంలోని ఇనగలూరు సైదాపురం గ్రామల మధ్య గత వారంలో ఇరువర్గాల ఘర్షణ కేసులో 11 మందిని 307 కేసులో చేర్చగా వారిలో ఐదు మందిని పట్టుకొన్న తొండూరు ఎస్సై ఘన మద్దిలేటి కోర్టు లో హాజరు పరుచగా వారికి రిమాండ్ విధించి జైలుకు తరలించడం జరిగింది. మిగతా 6 మందిని కూడా తొందరలో గాలింపు చేపడుతున్నామని వారిని కూడా త్వరగా పట్టుకొని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై విలేకరుల సమావేశం నిర్వహించి తెలియజేశారు.

## ప్రశ్నించే గొంతులను అణచివేస్తే ప్రజా తిరుగుబాటు



అక్రమ కేసులు కక్ష సాధింపు చర్యలని అంటున్న వైసీపీ నాయకులు

పీలేరు జూలై 23 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అణచివేస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని వాల్మీకిపురం వైసీపీ నాయకులు అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కూటమికి 164 సీట్లు వచ్చినప్పటికీ, వైఎస్ఆర్ సీపీకి కేవలం 11 సీట్లు వస్తే అందులో పెద్దిరెడ్డి కుటుంబంలో ఎంతమంది నిలబడితే అంతమంది గెలవడం రాష్ట్ర రాజకీయాలలో వారికి వచ్చినటువంటి మంచి పేరు, వారు చేస్తున్నటువంటి సేవలలో ప్రజాదరణ అనేది ఎంత ఉందనేది వేరే చెప్పనవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నీళ్ల భాస్కర్, అబ్దుల్ కలీమ్, కేశవరెడ్డి, శివారెడ్డి, శ్రీధర్ రాయల్, ఆనంద్, కువైట్ ఇబ్రహీం, రఘు, రవి, రాజబాబు, వెంకటస్వామి, ఆషర్, సాధిక్, చలపతి, మునిభాస్కర్, విశ్వనాథ, బబ్లు, జాకీర్, నాగార్జున, చంద్ర, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

పీలేరు జూలై 23 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన హామీ మేరకు సంక్షేమ బోర్డులో కోటి రూపాయలు జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. బుధవారం పీలేరు క్రాస్ రోడ్డు వద్ద భవన నిర్మాణ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ పెండింగ్ లోని 46వేల క్లైమ్లకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్,భవన నిర్మాణ కార్మికులు సతీష్ రెడ్డి, హుస్సేన్,శివ కుమార్, రమణయ్య, యోగేష్, రవి, సయ్యద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ ప్రజాస్వామికం



కెవి పల్లె జూలై 23 ప్రభాతవార్త:

రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని లిక్కర్ స్కాం పేరిట కూటమి ప్రభుత్వం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి గుండ్లూరి జయరామచంద్రయ్య ఖండించారు. ఎంపీ మిధున్ రెడ్డిని అరెస్టు చేయడం పట్ల వైఎస్ఆర్సిపి నాయకులు బుధవారం మండలంలోని గరినిమిట్టలో వైయస్సార్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గుండ్లూరి జయరామచంద్రయ్య స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ లిక్కర్ కేసు పేరిట మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. ఎంపి మిథున్ రెడ్డిని వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దిగవగల్ల శ్రీనివాసులు రెడ్డి, గజ్జెల శ్రీన్ రెడ్డి, రాంప్రసాద్ నాయుడు, వడ్లకుంట వెంకటేష్, సర్పంచ్ శ్రీనివాసులు, సిరి నాయుడు, అప్పిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, అడివి పల్లె రాజన్న, చామంచల సిద్దయ్య, మాజీ ఎంపీటీసీ రమేష్, రామానుజులు తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పథకం ద్వారా త్రాగునీరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు జూలై 23 ప్రభాతవార్త :

గండికోట రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి తాగునీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పీలేరు నియోజకవర్గ మండలాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్టు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చెప్పారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందుకోసం గండికోట రిజర్వాయర్ నుంచి పీలేరు, తంబళ్లపల్లె నియోజక వర్గాలకు 2000 కోట్ల నిధులతో పైపులైన్లు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. గుట్టం కొండ కేంద్రంగా రైతుల దగ్గర పది ఎకరాలు భూమి సేకరించి పంపింగ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అక్కడినుండి పైప్ లైన్ ద్వారా ఆరు మండలాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు జల జీవన్ మిషన్ ద్వారా చేపట్టబోయే ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ క్రమంలో నాయకులు అధికారులు సమన్వయంతో పనులు చేసుకోవాలని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతా ధికారులు, రైతులు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు

యర్రగుంట్ల జులై 23 ప్రభాతవార్త



మండలంలోని తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో ఊరు పేరు తెలియని వృద్ధుడు బుధవారం మృతి చెందాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధున్ని పొద్దుటూరు స్థానికులు ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ ఆశ్రమ నిర్వాహలకు తెలపడంతో అక్కడికి వెళ్లి తీసుకొని రావటం జరిగింది. ఆ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలను అభాగ్యులను ఆదరించడం, అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాథగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య సురేంద్ర, ,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు..

## భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) ఆవిర్భవ వేడుకలు



యర్రగుంట్ల జులై 23 ప్రభాతవార్త

డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నందు భారతీయ మజ్దూర్ సంఘ్‌ను (బీఎంఎస్) ఆవిర్భావం సందర్భంగా ఆర్టీపిపీలో యూనియన్ కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నట్లు ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చౌటిపల్లి రామగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ యూనియన్ జండాను యూనియన్ కార్యాలయంలో ఎగురవేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తు పంత్ బాపూరావు తెంగిడి స్థాపించడం జరిగినదని అన్నారు. బీఎంఎస్ ఏర్పడి దాదాపు 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని 71వ సంవత్సరంలో అడుగుపెడుతుందన్నారు. ఏపీ జెన్కో కంపెనీ సెక్రటరీ సివిఆర్ ప్రసాద్ రెడ్డి యూనియన్ జండా ఎగర వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు సుధాకర్, సుబ్బారావు, వాసు మరియు డాక్టర్ ఎం వి ఆర్ ఆర్ టి పి పి రీజనల్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, నాగ మునయ్య, వీరారెడ్డి, రాజేష్, బాలాజీ మరియు కాంట్రాక్ట్ కార్మికులు నరేష్, శ్రీను, సుధాకర్ ఆచారి, సుబ్బరాయుడు, హరి, దస్తగిరి, షబ్బీర్, ముస్తఫా మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## వేరుశనగ విత్తనాల పంపిణీ

ప్రొద్దుటూరు జూలై 23 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కాలమాపురం గ్రామ సచివాలయంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మరియు జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా ప్రొద్దుటూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రైతు సంఘం ద్వారా ఆహారం మరియు పోషకాల భద్రత మరియు ఒంటె నూనెలు నూనె గింజలు జాతీయ పథకం లో భాగంగా బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి చేతుల మీదుగా వేరుశనగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ ఏడి అనిత అశోక్ ఏవో వర హరి లక్ష్మణ్ ఆదినారాయణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో పవన్ కుమార్ మరియు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పీ4 పాలసీ

గాలివీడు, జులై 23(ప్రభాతవార్త):

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పీ4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. బుధవారం గాలివీడు-1 సచివాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో ఉన్న సంపన్నులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ఉన్నత విద్యావేత్తలు, ఎన్నారైలు, ఉద్యోగులు మొదలైన వారు మార్గదర్శకులుగా మారి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటకు గాను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. అర్హత మరియు అవసరమున్న తెలియజేసిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అవగాహన కల్పించి, ఎంపిక కాబడిన బంగారు కుటుంబాలలో అనర్హులను గుర్తించి అర్హులను చేర్చుటకు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రత్యేకాధికారి, ఈ గ్రామసభ నందు తెలియజేసిన విధంగా 8 సచివాలయాల్లో బుధవారం గ్రామసభను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే నేడు 8 సచివాలయాల్లో గ్రామసభ నిర్వహించబడునన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాల అక్రమణలపై నోటీసులు జారీ చేస్తా



సిద్దవటం జూలై 23 ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలాల అక్రమణలపై సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేస్తామని సిద్దవటం తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు హెచ్చరించారు. మండలంలోని ఉప్పరపల్లి, మాధవరం 1,2,3 వార్డు గ్రామ పంచాయతీలలోని ప్రభుత్వ స్థలాలను బుధవారం తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మాధవరం 1,2,3 వార్డు పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పరిశీలించడం జరిగిందన్నారు. రెవిన్యూ శాఖ నుంచి ఎలాంటి అనుమతి పొందకుండా కొందరు ఆక్రమణలకు పాల్పడి నిర్మాణాలు చేపట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని వారికి త్వరలో నోటీసులు జారీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, విఆర్ఏ పాల్గొన్నారు.



## వాహనదారులు లైసెన్సు తప్పనిసరి కలిగి వుండాలి

వేంపల్లె: జూలై 23 (ప్రభాత వార్త):

వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్ ఐ తిరుపాల్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక పట్టణంలో తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం లో వెళ్ళేటప్పుడు రికార్డులు తమ వద్ద వుంచుకోవాలని సూచించారు.

## పౌరులకు శక్తివంతమైన సాధనం స.హ.చట్టం



గాలివీడు, జులై 23(ప్రభాతవార్త):

సమాచార హక్కు చట్టం అనేది పౌరులకు శక్తివంతమైన సాధనమని మండల వ్యవసాయాధికారిణి గౌతమి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005పై మండల స్థాయి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమకు కావాల్సిన సమాచారం ప్రతి శాఖ నందు సంబంధిత పౌర సమాచార అధికారికి దరఖాస్తు చేసి సమాచారాన్ని పొందవచ్చున్నారు. అంతేగాక సమాచార చట్టం 2005 విధి విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మణి, వీఏఏలు, వీహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## సారాయి స్వాధీనం ఒక్కరు అరెస్ట్

కె.వి పల్లి, జులై 23 ప్రభాతవార్త :



కె.వి పల్లి మండలం, నూతన కాలువ పంచాయతీ, గురకం పల్లి వద్ద ఉప్పుతోళ్ల హరి (64) ను అరెస్ట్ చేసి హరి వద్ద నుంచి ఐదు లీటర్లు నాటు సారాయి స్వాధీనపరచుకుని ఎక్సైజ్ కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్న రెడ్డెప్ప తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ వారికి అందజేయాలని ప్రజలను కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి చిన్న రెడ్డప్ప కోరారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

కె.వి పల్లి జులై 23 ప్రభాతవార్త :



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహనను పెంపొందించుచు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది మండల వ్యవసాయ అధికారి మాధవి అన్నారు ఈరోజు కె .వి.పల్లి మండలం తువ్వపల్లి గ్రామం రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై పూర్తిగా అవగాహన కల్పించి వివిధ సెక్షన్లు వివరించారు సెక్షన్ 6,7 (1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)() ప్రకారం కార్యాలయం ఆవరణలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పౌర సమాచార అధికారి పేరు హోదా మొబైల్ నెంబర్ సహాయ పౌర సమాచారం అధికారి పేరు హోదా మరియు మొబైల్ నెంబర్ హోదా స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులకు సంస్థల నుండి పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు .ప్రవీణ్ బాబు, వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

కలికిరి, జులై 23, ప్రభాతవార్త:



కలికిరి మండలం అద్దవారిపల్లె రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీ హేమలత చట్టం ముఖ్య ఉద్దేశం, పౌర సమాచార అధికారి విధులను వివరించారు. సమాచార హక్కు చట్టంపై దరఖాస్తు చేసుకున్న వారికి కాల పరిమితి గురించి, నియమ నిబంధనల గురించి తెలిపారు. మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు తెలిపి బోర్డులను కూడా అమర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దెవారిపల్లి, గుండ్లూరు ఆర్ఎస్‌కే ఇన్‌ఛార్జిలు నగేష్ నాయక్, ప్రమీల, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులని నీతి వ్యాఖ్యలు చేయడం తగదు

**టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి**

ప్రొద్దుటూరు, జులై 23, ప్రభాతవార్త





రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును అక్రమమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతం మరిచి నీతి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బుధవారం తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతం మరిచి మాట్లాడుతున్న తీరు చూస్తుంటే సత్య హరిచంద్రుని వారసుడు వచ్చినట్లుందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో చేలగాటమాడుతూ వైయస్ జగన్ ఆయన అనుచరులు ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. అందులో భాగమే రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అన్నారు. నిజంగా మిథున్ రెడ్డిది అక్రమ అరెస్టు అయితే శివాలయం కూడలిలో అక్రమ అరెస్టు కాదని తాను చర్చకు సిద్ధమని ప్రవీణ్ సవాల్ విసిరారు. గతంలో తమ ఇంటి పైకి ఆయన కౌన్సిలర్లను, వారి పార్టీ నాయకులను పంపించి, తమ మీద దాడి చేయించి, అతని అనుకూల పోలీసు అధికారులు కూడా అక్కడ ఉండగానే తన మీద 307 కేసు పెట్టించి జైలుకు పంపించిన విషయం మరిచావా అని ప్రశ్నించారు. అతను శివాలయం సెంటర్ కు రాలేదంటే తన పైన పెట్టిన కేసులు అక్రమమేనని వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టు చేసినప్పుడు వైసీపీ నాయకురాలు రోజా, మరికొందరు పటాసులు కాల్చి పండగ చేసుకోలేదా అని ప్రశ్నించారు. కానీ వైసీపీ నాయకులను అరెస్టు చేసినప్పుడు టిడిపి వారు ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలు చేశామా అని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి హైదరాబాదులో ఉంటే అంగళ్ల దగ్గర జరిగిన సంఘటనలో కేసు నమోదు చేశారని, బి.సి.జనార్ధన్ రెడ్డి, సోమిరెడ్డి, అమర్నాథ్ రెడ్డిలపై ఎన్ని కేసులు పెట్టి హింసించారో గుర్తు లేదా అని ప్రశ్నించారు. సొంత పార్టీలో ఉన్న రఘురామ కృష్ణమ రాజును దారుణంగా కొట్టించి బొబ్బలు వచ్చేలా చేసారే ఇవన్నీ గుర్తు లేవా అన్నారు. ప్రొద్దుటూరులో నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే ఊరంతా ఫ్లెక్సీలు కట్టించి, ప్రజలు నిలబడకుండా చేసి, చివరకు కోడిగుడ్లు కూడా వేయించింది రాచమల్లు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నీతి వాక్యాలు మాట్లాడడం మానుకోవాలని సూచించారు.

# పురోగతి సాధించిన కార్యదర్శి



పుల్లంపేట జూలై 23 (ప్రభాతవార్త)

పుల్లంపేట మండలం తిప్పాయపల్లె గ్రామ సచివాలయ పరిధిలో చెత్త సేకరణ వ్యర్థాల ప్రాసెస్ కేంద్రంలో గతంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేసినప్పటికీ నేటికి పురోగతి సాధించడంపై ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్ ను జిల్లా కలెక్టర్ చామకూరి బుధవారం అభినందించారు. చెత్తసేకరణలో పురోగతి ఇదే విధంగా సాధించాలని జిల్లా కలెక్టర్ కార్యదర్శికి సూచించారు. గత నెలలో 5వ తేదీన తిప్పాయపల్లె లో చెత్తసేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు అక్కడ పురోగతి సక్రమంగా లేకపోవడం వల్ల కార్యదర్శి పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే. దాంతో కార్యదర్శి పట్టుదలగా చెత్త సేకరణ కేంద్రంలో పురోగతి సాధించడానికి తమ సాయి శక్తులు ఉపయోగించి పట్టుదలతో పురోగతిని సాధించడం జరిగింది. ఈ పరిస్థితులలో బుధవారం ఎస్ డబ్ల్యు యు పి సి వి జిల్లా కలెక్టర్ మరొకసారి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. గతంలో కంటే నేడు పురోగతి కనిపించడంతో తక్కువ సమయములో తక్కువ మంది అంబాసిడర్లను వినియోగించుకుని పురోగతి సాధించడంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు సచివాలయ కార్యదర్శిని అభినందించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ ఇలాంటి పురోగతిని సాధించి జిల్లా అభివృద్ధి కి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారెడ్డి,ఎంపీడీవో జయశ్రీ, ఎంపీడీవో కార్యాలయం ఏవో శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాలు చట్టరిత్యా నేరం

**ఐసిడిఎస్ పీడి ఉమాదేవి**



సమావేశంలో మాట్లాడుతున్న పీడి

మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :

బాల్య వివాహాలు జరిపితే కఠిన శిక్షలు విధిస్తామని, బాలల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా శిశుసంక్షేమశాఖ అధికారిణి ఉమాదేవి తెలిపారు. బుధవారం మదనపల్లె శిశుసంక్షేమశాఖ కార్యాలయంలో డివిజన్ స్థాయిలో మిషన్ వాత్సల్య పథకం జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఐసిడిఎస్ పీడి మాట్లాడుతూ బాలికల అక్షరాస్యతను ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికల నిష్పత్తిని పెంచాలన్నారు. సమాజంలో అనాధ బాలలు, పాక్షిక అనాధులు, దీర్ఘకాలిక వ్యాదులతో బాదపడుతున్నా బాలలు, బిక్షాటనకు గురవుతున్న బాలలు, బాల్యవివాహాలకు గురవుతున్న బాలలకు రక్షణ సంరక్షణ అసవరమైన బాలలను సంరిక్షండంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి వినోద్ మాట్లాడుతూ ప్రతి ఇక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీలు, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుస్తాం

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**

నిమ్మనపల్లె, జులై 23 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని పిట్టావాండ్లపల్లెలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుస్తోందని తెలిపారు. ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాల అమలపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న తల్లికి వందనం పథకంతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పించారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తల్లికి వందనం పథకంతో ప్రతి విద్యార్థికి రూ.13వేలు తల్లిఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అర్హులైన వారందరికి పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం సంక్షేమపాలన సాగించి లబ్ధి సమకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# బ్రాడ్‌కాస్టింగ్‌పై పోస్టర్స్ ప్రదర్శన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బ్రాడ్‌కాస్టింగ్‌డే సందర్భంగా పోస్టర్స్ ప్రదర్శన కార్యక్రమం జరిగింది. కళాశాలలోని ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్(ఈసిఈ)శాఖ ఆధ్వర్యంలో బ్రాడ్‌కాస్టింగ్ సాంకేతికత అభివృద్ధి అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు బ్రాడ్‌కాస్టింగ్ సాంకేతికత యొక్క పరిణామాన్ని విశ్లేషించే, అర్థం చేసుకునే, సృజనాత్మకంగా ప్రదర్శించే వేధికను కల్పించడమే అన్నారు. విద్యార్థులు బ్రాడ్‌కాస్టింగ్ ప్రారంభ దశల నుంచి డిజిటల్ స్ట్రీమింగ్, 5జి ఇంటిగ్రేషన్, కృత్రిమ మేదస్సుతో నడిచే మీడియా డెలవరి వంటి ఆధునిక అభివృద్ధుల వరకు విస్తృత అంశాలపై పోస్టర్లను రూపొందించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# న్యాయవాద వృత్తి గౌరవానికి భంగం వాటిల్లకూడదు

(న్యాయవాది యొక్క 7 సంవత్సరముల సస్పెన్షన్‌ను సమర్థించిన సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, జూలై 23 ప్రభాతవార్త :

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీసుకున్న క్రమశిక్షణా చర్యలను ఛాలెంజ్ చేస్తూ ఓ న్యాయవాది దాఖలు చేసిన అప్పీలును సుప్రీం కోర్టు తిరస్కరించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సదరు న్యాయవాదిని 7 సంవత్సరముల పాటు సస్పెండ్ కూడా చేసింది. మధురై లో ఓ హోటల్‌ను న్యాయవాది తన కారుతో ఢీ కొట్టించినందుకు సదరు హోటల్ యజమాని పిర్యాదు చేయడంతో ఈ శిక్ష విధించబడినది. జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ అప్పీలును త్రోసిపుచ్చుతూ న్యాయవాదులు క్రమశిక్షణతో మెలగాలని, వృత్తి గౌరవాన్ని దెబ్బతీయకూడదని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. బిసిఐ న్యాయవాదిని ముందుగా ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేయగా పిర్యాదుదారు సంతృప్తి చెందక సుప్రీం కోర్టులో ఈ విషయాన్ని ఛాలెంజ్ చేశాడు. కానీ కోర్టు అప్పీలును త్రోసిపుచ్చింది. దీని తరువాత పిర్యాదుదారు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో రివ్యూ పిటీషన్ దాఖలు చేయగా సమీక్షించిన బార్ కౌన్సిల్ సస్పెన్షన్ వ్యవధిని 7 సంవత్సరములకు పెంచినది. సవరించిన శిక్షను సవాల్ చేస్తూ సదరు న్యాయవాది సుప్రీం కోర్టును ఆశ్రయించగా మునుపటి అప్పీలును పిర్యాదుదారు సుప్రీం కోర్టు అనర్హమైనదిగా కొట్టివేసిన తరువాత బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా క్రమశిక్షణా కమిటీ సమీక్షను అంగీకరించలేమని అప్పీలుదారు తరుపున న్యాయవాది వాదించారు. బిసిఐ నిర్ణయించిన శిక్ష విషయంలో జోక్యం చేసుకోవడానికి తమకు ఆస్కారం లేదని బెంచ్ ఇది వరకటి తీర్పులో చెప్పడాన్ని గుర్తు చేశారు. అయితే బెంచ్ ఈ వాదనతో విభేదించింది. ప్రస్తుత అప్పీలు విచారణ సందర్భంగా బెంచ్ న్యాయవాది ప్రవర్తనను ఎత్తిచూపింది. వకాలత్ నామా దాఖలు చేయడం ద్వారా ఏడాది సస్పెన్షన్‌ను ఉల్లంఘించడాన్ని కూడా గుర్తు చేస్తూ చివరికి న్యాయస్థానం న్యాయవాది యొక్క అప్పీలును త్రోసిపుచ్చుతూ న్యాయవాది యొక్క 7 సంవత్సరముల సస్పెన్షన్‌ను సుప్రీం కోర్టు సమర్థిస్తూ ఈ తీర్పును వెలువరించింది. (సిఎ నెం.7096/2025 డైరీ నెం.28536/2025)

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దువ్వూరు, జూలై 23, ప్రభాతవార్త:

ఈనెల 12వ తేదిన మండల పరిధిలోని క్రీస్తురాజుపురం వద్ద జాతీయ రహదారిపై టిప్పర్, మోటార్ సైకిల్ ఢీకొనగా గాయపడ్డ వ్యక్తి బుధవారం మరణించినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. 12వ తేది జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలనాగయ్య, మద్దూరు హుస్సేనయ్యలు మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా వచ్చి టిప్పర్ ఢీ కొంది. దీంతో బాల నాగయ్య అక్కడిక్కడే మరణించగా హుసేనయ్యకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కొరకు తిరుపతి స్విమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ హుస్సేనయ్య(63) బుధువారం మరణించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ ల పాలన



పులివెందుల,జూలై 23, ప్రభాత వార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలన బాబు సురిటి మోసం గ్యారంటీ లాగా సాగుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీ గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలోనే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వై. ఎస్ ఆర్ ఆడిటోరియం నందు వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల మున్సిపాలిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరు అయిన మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్ మనోహర్ రెడ్డి ,మధు రెడ్డిలు మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గారంటీ అనే అంశంపై కార్యకర్తలకు వివరించారు. ఇంకా చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం వలన ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎండు గడుతున్నారని విమర్శించా రు. అంతకు మునుపు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ చిన్నప్ప, నూర్ భాస్ రాష్ట్ర అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మన్ హఫీజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమోళి, వాల్మీకి మాజీ డైరెక్టర్ నారాయణ స్వామి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు బాల అశ్వర్త రెడ్డి, రమేష్ నాయుడు, వీరా రెడ్డి,నాగరాజు, సంపత్, సోఫాల వీరా, కనక, లక్ష్మి నారాయణ రెడ్డి, తులసి రామిరెడ్డి, శ్రీరామిరెడ్డి, రఘు, శ్రీనివాసులు రెడ్డి గంగన్న, రామ మూర్తి రెడ్డి, శ్రీరామ్, రమేష్, రాజేష్, చలపతి, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణానికి నోచుకోని పశువుల తొట్లు

కాశినాయన జులై 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని కత్తెరగండ్ల పంచాయతీలో చెన్నవరం గ్రామానికి చెందిన పశువుల తొట్టి ఎక్కడ కూడా నిర్మాణం చేపట్టలేదు కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి ఊరిలో మగ జీవులు నీటి కోసం అల్లాడుతున్నాయి అనే ఉద్దేశంతో ప్రభుత్వం మంజూరు చేస్తే అధికారులు వీటిని పట్టించుకోకుండా వాళ్లకు జేబులు నింపే పనులు మాత్రమే చేస్తున్నారు కానీ ప్రభుత్వం చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు పట్టించుకోవడం లేదు అని మండల ప్రజలు వాపోతున్నారు వేసవికాలం కానీ ఇతర కాలం కానీ త్రాగు నీటి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకంలో దాదాపు 40 వేల రూపాయలు ఒక తొట్టికి మంజూరు చేసి 17 పంచాయతులకు గాను 38 తొట్లు ప్రభుత్వ మంజూరు చేసింది అయినా చెన్నవరం గ్రామంలో తొట్టి ఎందుకు నిర్మించడం లేదో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది రెండు నెలల క్రితం తొట్టి కోసమే గుంత తీశారు నిర్మాణం మర్చిపోయారు ఈ విషయంపై ఎంతమంది అధికారులకు టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో , ఏపీడికి సమాచారం ఇచ్చిన ఫలితం శూన్యం అక్కడ నిర్మాణం ఎందుకు చేపట్టలేదు ఇందులో ఉన్న అంతర్గతం ఏమిటి దీనిపై స్పందించి జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై టెక్నికల్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డి వివరణ కోరగా రాజకీయ సమస్యలతో ఇక్కడ నిర్మాణం చేపట్టలేదని సమాధానం దాటవేశాడు.



# బీసీల కుల గణణ త్వరితగతిన చేపట్టాలి



ప్రొద్దుటూరు క్రైం, జులై 23, ప్రభాతవార్త:

తెలంగాణ తరహా మేరకు ఏపీలో కూడా బీసీల కుల గణన త్వరితగతిన చేపట్టాలని బీసీలకు 43 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలలో కల్పిస్తూ దేశ వ్యాప్తంగా బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని స్వర్ణ భారత్ ప్రజాస్వామ్యపార్టీ ప్రొప్రైటర్ దశరథరామయ్య పేర్కొన్నారు. బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ల కోసం కృషి చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దేవానంద్, రంగా నాగార్జున, బొడగల రాజ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయంగా జీవిద్దాం

**ఫ్యాక్షన్ జోలికి వెళ్లి జీవితం నాషనం చేసుకోవద్దు**

పెండ్లిమర్రి, జులై 23, ప్రభాతవార్త:



ఆత్మీయంగా జీవిద్దాం.. మన పిల్లల బంగారు భవితకు బాటలు వేద్దామని కడప రూరల్ సీఐ చల్లని దొర, పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని చెన్నంరాజుపల్లె గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం పోలీసు కళా జాత బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సీఐ చల్లని దొర మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న ఘర్షణలకు పాల్పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పోలీసు బృందం వారిచే నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా మేలు కొలుపు కార్యక్రమంలో నాటక ప్రదర్శనతో వారి జీవితాల్లో మార్పు కోసం అవగాహన కల్పిస్తున్నామన్నారు. గొడవలకు పాల్పడి స్టేషన్లలో కేసులు పెట్టుకొని ఇబ్బందులు పడవద్దని భూ సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల వద్ద పరిష్కరించుకోవాలన్నారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఓటీపీలు తెలపాలని ఫోన్లు చేస్తే వివరాలు వెల్లడించరాదన్నారు. పోక్సో యాక్ట్, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, డయల్ 112, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు సీఐ తెలిపారు. కళాజాత బృందం నాటకం గ్రామస్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం

బద్వేలు ,జూలై 23, ప్రభాత వార్త

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరంలాంటివని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. బుధవారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 20,23,326 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆమె పలువురు బాధితులకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అంద్నిచి సహకాలంలో, వైద్యం, వృద్ధాప్య ఆసక్తులు వంటి అత్యవసర జీవోపాధిలను ఎదుర్కొనే పరిస్థితులలో ఉన్న సామాన్య కుటుంబాలకు ఊరట కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న వారు విజయమ్మకు, టిడిపి పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# హస్తవరంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



హస్తవరం సంపద సృష్టి కేంద్రంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి



హైస్కూల్లో వసతులపై హెచ్‌ఎం తో మాట్లాడుతున్న కలెక్టర్

రాజంపేట, జూలై 23 ప్రభాతవార్త

రాజంపేట మండలం హస్తవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,వ్యర్థపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యర్థపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రంలోకి తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి తీసుకురావాలని గ్రామపంచాయతీలోని అన్ని కుటుంబాల నుండి చెత్త సేకరణ జరగాలని పంచాయతీ సెక్రటరీని శ్రీనివాసులును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం హస్తవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి,విద్యార్థులకు పెట్టే భోజనం తయారీ, మరుగుదొడ్ల నిర్వహణ, మౌలిక సదుపాయాలపై పాఠశాల ఉపాధ్యాయులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ తనిఖీ లో రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపుతోనే ఎంపీ అరెస్ట్

పీలేరు జూలై 23 ప్రభాతవార్త:

పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపుతోనే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ను నిరసిస్తూ బుధవారం పీలేరు పట్టణంలో నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీకి సంబంధం లేని లిక్కర్ కేసులో ఇరికించారని తెలిపారు. చిత్తూరు ఉమ్మడి జిల్లాలో వైఎస్సార్సీపీకి పెద్దిరెడ్డి కుటుంబం బలమైందని, పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఎంపీని అరెస్ట్ చేశారన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటపడుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు గాని హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా, అభివృద్ధి. సంక్షేమం గూర్చి పట్టించుకోకుండా 26 జిల్లాల్లో వైఎస్సార్సీపీ నాయకులను అరెస్ట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుని ప్రజలను 14 నెలలు గడుస్తున్నా. అభివృద్ధి, సంక్షేమం గూర్చి పట్టించుకోకుండా 26 జిల్లాల్లో వైఎస్సార్సీపీ నాయకులను అరెస్ట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఉన్న మూడన్నర సంవత్సరాల కాలంలో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం తద్యమని, జగన్మోహన్ రెడ్డి సీఎం. అయితే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏంటో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం కక్షసాధింపు ధోరణి మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ మిథున్ రెడ్డి విడుదలయ్యేంతవరకు వివిధ రకాల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ సతీష్ రెడ్డి. జెడ్పీటీసీ రత్నశేఖర్ రెడ్డి. సర్పంచ్ లు డాక్టర్ హబీబ్బాషా, చంద్రారెడ్డి, చెంగల్రాయుడు. నాయకులు ఉదయ్కుమార్, స్టాంపుల మస్తాన్, అమరనాథరెడ్డి, నారే వెంకటరమణారెడ్డి, షాకీర్, కాలనీ చిన్న, విక్టరీ వెంకటరమణారెడ్డి, మునీర్, నాగభూషణం, మధుసూదన్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, సునీల్ రెడ్డి, వినోద్, శ్రీనాథరెడ్డి, జయపాలరెడ్డి. అబీద్, దావూద్, మల్లీశ్వరి, లక్ష్మి, నాగరాజమ్మ, సపూరా. రాజలక్ష్మి. అరుణ. మస్తానమ్మ పాల్గొన్నారు.










రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

**కడప జిల్లా**

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్, చక్రాయపేట

**అన్నమయ్య జిల్లా**

వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేదీ : 24.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086